మనం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి - మంచిర్యాల - కొమురంభీమ్
బుధవారం | 23 | ఆగస్టు | 2023 | పేజీలు : 8


## అర్హులందరితో ఓటు వేయించడం
# వయోవృద్ధుల బాధ్యత




### కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 22 (మనం న్యూస్): ఎన్నికల సమయంలో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా వయోవృద్ధులు బాధ్యతగా వ్యవహరించి తమ కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంతాల వారు ఓటు వేసేలా అవగాహన కల్పించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల సంఘం నిర్వహించిన క్రమబద్ధమైన ఓటరు విద్య, ఎన్నికల భాగస్వామ్యంపై జిల్లా కేంద్రంలోని గోదావరి రోడ్లో గల సనన్న డే కేర్ సెంటర్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా స్త్రీ, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ వయోవృద్ధులు తమ జీవితంలో పొందిన అనుభవంతో తమ ఓటు హక్కు వినియోగించుకోవడంతో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, పార్కులలో వాకింగ్ సమయంలో స్వచ్ఛందంగా ఓటింగ్ వేసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించాలని, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన మన దేశంలో ఎన్నికలలో ఓటు హక్కు వినియోగం ద్వారా దేశాన్ని పాలించే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే హక్కు రాజ్యాంగం మనకు కల్పించిందని తెలిపారు. ఫారం-6, 7, 8 ద్వారా ఓటరు నమోదు, జాబితాలో వివరాలు మార్పులు, సవరణలు, తొలగింపులు చేయడం జరుగుతుందని, 2వ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం-2023లో భాగంగా చిరునామా మారిన వారు ప్రస్తుత నివాసం ప్రాంతానికి తమ ఓటు మార్చుకోవాలని తెలిపారు. 18 సంలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాలని, ఓటు వేసే ముందు మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి, ప్రజా సంక్షేమానికి కృషి చేసే వారికి ఓటు వేసి సమర్థవంతమైన నాయకత్వం అధికారంలోకి వచ్చేలా ఆలోచించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వయోవృద్ధులు, దివ్యాంగ ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పూర్తి స్థాయి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని వారు హోమ్ ఓటింగ్ కొరకు నిర్ణీత ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లయితే ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆనంద నిలయంలో ఆశ్రయం ఉంటున్న వయోవృద్ధులు దండే రాజవ్వ, గంగిపెల్లి అమృత, కొదాటి ఓదమ్మలను సన్మానించారు. ఈకార్యక్రమంలో మంచిర్యాల తహశిల్దార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్రెడ్డి, వైస్ చైర్మన్ చందూరి మహేందర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్, డే కేర్ సెంటర్ అధ్యక్ష, కార్యదర్శులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆదివాసి బిడ్డ
# విద్యనభ్యసించాలి
### కలెక్టర్ హేమంత్ సహదేవరావు




కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 22 (మనం న్యూస్): జిల్లాలోని ఆదివాసి ప్రాంతాల్లోని ప్రతి ఆదివాసి బిడ్డ విద్యనభ్యసించి ఉన్నత స్థాయిలో నిలిచేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివాసి పటేళ్లు, గోండ్వాన రాయి సెంటర్, సర్ మెడి, సభ్యులతో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎస్పీ సురేష్ కుమార్తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఆదివాసి, గిరిజన బిడ్డ ఉన్నత చదువులు చదువుకుని ఆదివాసీలకు మార్గదర్శకంగా నిలిచి అభివృద్ధి చెందేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాలలో తాత్కాలిక రహదారుల నిర్మాణం చేపట్టి రాకపోకలు సాగించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆదివాసి గ్రామాలలో మిగతా 2లో..

# గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు గడువులోగా పూర్తి చేయాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి

వేములవాడ టౌన్, ఆగస్ట్ 22 (మనం న్యూస్): వేములవాడ గుడి చెరువు అభివద్ధి, సుందరీకరణ పనుల్లో వేగం పెంచి, అక్టోబర్ మొదటి వారంలోగా పనులు పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ అనురాగ్ జయంతి పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని గుడిచెరువు అభివృద్ధి పనుల పురోగతిని మంగళవారం ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 12 కోట్ల రూపాయలతో గుడి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. సాధ్యమైనంత ఎక్కువమంది కూలీలతో రెండు షిఫ్టుల్లో పనులు చేపట్టి, అక్టోబర్ మొదటి వారంలోగా బతుకమ్మ పండుగకు ముందే అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతీ శనివారం సమీక్ష నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు పరిస్థితిని తనకు తెలియజేయాలన్నారు. గుడి చెరువు మధ్యలో వాటర్ ఫౌంటేన్ పెట్టవచ్చా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, పనుల్లో జాప్యం జరగకుండా, గడువుకు ముందే పనులు పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించుకుని, ఆ దిశగా పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీటీడీఏ కార్యదర్శి సమ్మయ్య, ఎస్టేట్ అధికారి సత్యనారాయణ, తహశీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ క మిషనర్ అన్వేష్, పర్యాటక శాఖ ఏఈ అనూష, కాంట్రాక్టర్ సతీశ్, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి కో-ఆర్డినేటర్లకు సన్మానం



కరీంనగర్, ఆగస్టు 22 (మనం న్యూస్): కరీంనగర్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు గా నియమితులైన బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , మాజీ డిప్యూటీ మేయర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్‌లను పార్టీ పశ్చిమ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలోమంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దూబాల శ్రీనివాస్, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాలరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధర్మారం వెంకటస్వామి, జిల్లా ఎన్నికల సెల్ కన్వీనర్ బండ రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యనారాయణ రెడ్డి, జోన్ ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లలితా దేవి మణిద్వీప వర్ణనా పారాయణం



మెట్ పల్లి, ఆగస్ట్ 22 (మనం న్యూస్): పట్టణంలోని ఓంకారేశ్వర దేవాల యంలో అన్నపూర్ణ దేవి సమక్షంలో లలితాదేవి మణిద్వీప వర్ణనా పారాయణాన్ని మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి చీర, సారె ఒడి బియ్యం, పూలు పండ్లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహిళలు, ఆలయ పురోహితులు పాల్గొన్నారు.

# ప్రతి ఆదివాసి బిడ్డ విద్యనభ్యసించాలి

మొదటి పేజీ తరువాయి..

వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించి ఎల్లవేళలా మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆదివాసి యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా కుట్టు మిషన్ల శిక్షణ, పంపిణీ, జైపూర్ కృత్రిమ పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించేందుకు ఆదివాసి పటేళ్ళు, సర్ మెడిలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, భారీ వర్షాల సమయంలో తమ గ్రామాలలో అత్యవసర చర్యలు, సహకారం అందించేందుకు కృషి చేయాలని, సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారుల సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఆదివాసి గ్రామాలలో రాయి సెంటర్ల ఏర్పాటు ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో రాయి సెంటర్ల ఏర్పాటు కొరకు స్థలాల గుర్తింపు, నిర్మాణం కొరకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు గిరి వికాసం పథకంలో భాగంగా చేపట్టే అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాత కలెక్టరేట్ భవనాన్ని యువజన శిక్షణ కేంద్రం కొరకు అందజేసి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో రాయి సెంటర్లు, సర్ మెడిలు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి జిల్లా అభివృద్ధికి దోహదపడాలని, ఆదివాసి గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గిరిజన కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆదివాసి యువతకు వాహన డ్రైవింగ్ లైసెన్స్ కొరకు పోలీస్ శాఖ వారి సహకారంతో లైసెన్స్ జారీకి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఆదివాసి పటేళ్లు తమ గ్రామాలలో 18 సంవత్సరాలు వయసు నిండిన వారందరూ ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం గిరిజన కళాకారులు శంకర్, వెడ్మ రాము, కుల సంఘ పెద్దలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి అచ్చేశ్వరరావు, సిఐలు, ఎస్ఐలు, గిరిజన సంఘం నాయకులు సిడం అర్జు, కుర్సింగ మోతిరామ్, కుమ్రం మాంతయ్య, పెందూర్ సుధాకర్, లక్ష్మణ్, సర్ మెడిలు, పటేళ్లు, రాజ్ గోండ్ సేవా సమితి నాయకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్యాలయం ఎదుట రేపాక గ్రామస్థుల ధర్నా

ఇల్లంతకుంట, ఆగస్టు 22 (మనం న్యూస్): తమ వార్డులను గ్రామపంచాయితీ నుంచి విడదీయవద్దని డిమాండ్ చేస్తూ రేపాక గ్రామానికి చెందిన 9, 10 వార్డులకు చెందిన ప్రజలు మంగళవారం గ్రామపంచా యితీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో గ్రామ పంచాయతీ నుండి పల్లె కాలనీలోని రెండు వార్డులను విడదీయరాదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 9వార్డు సభ్యులు కమల్ల శ్రీనివాస్ 10వ వార్డు సభ్యులు గొర్ల నాగలక్ష్మి, నాయకులు యాదగిరి, కొలుపుల లక్మన్, నూనె శ్రీనివాస్, పెద్ద లక్ష్మణ, మీసాల ఓజయ్య, పండుగు శంకర్, గానేవారం శ్రీనివాస్, కమల, రాములు, ప్రవీణ్, కమల్ల ఏలేష్, గొర్ల స్వామి, బీరయ్య, గురాల రాజయ్య, బుర్ర రాజు, గొర్ల ప్రసాద్, అసరి సంతు, కొలుపుల తిరుపతి, అన్నల్ దాస్ కాశీరాం, తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్లను చైతన్య పరిచేందుకు ప్రతినిధులు కృషిచేయాలి

**- సంక్షేమ పథకాలలో బిఆర్ఎస్ ఏ నెంబర్ వన్**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**



సుల్తానాబాద్,ఆగస్టు 22 మనం న్యూస్ : ప్రతి గ్రామంలో ఓటర్లను ప్రభావితం చేసి బిఆర్ఎస్ పార్టీని ఆదరించేలా ప్రతినిధులు కృషి చేయాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎస్‌విఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతినిధులు ఒక్కొక్కరు 50 మందిని ప్రభావితం చేసి బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ వారు బిఆర్ఎస్ కు ఓటు వేసేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే అగ్రభాగాన నిలిపి దేశం గర్వించదగ్గ స్థాయికి తీసుకువచ్చారని దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ప్రజలందరికి పెద్దన్నగా నిలిచారనాన్రు. ప్రతి గ్రామంలో చేసిన మౌళిక సదుపాయాలను గ్రామంలో ముఖ్య కూడలిల వద్ద నలుగురు ఒక చోట చేరిన సందర్భంగా ప్రభుత్వం చేసిన సంక్షేమం అభివృద్ధిని వివరించాలని ఎన్నికలలో ఇచ్చిన హామీలతో పాటు అనేక కొత్త పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఇంటిలో ఒక సంక్షేమాన్ని అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కిందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం మూడవసారి అధికారం చేపట్టే విధంగా ప్రజలను చైతన్యం చేసి వారందరూ మళ్లీ ముఖ్యమంత్రి పాలన కోరుకునేలా చూడాలన్నారు. అభివృద్ధి అంటేనే తెలంగాణ తెలంగాణ రాష్ట్రం అని ఇతర రాష్ట్రాల ప్రజలు యోచిస్తున్నారని కొన్ని రాష్ట్రాల ప్రజలు తమ రాష్ట్రంలో తెలంగాణలో అమలవుతున్న పథకాలను ప్రవేశపెట్టాలని ఆయా ప్రవేశపెట్టాలని ఆయా రాష్ట్రాలలో డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రజల కోరికకు అనుగుణంగా తెరాస పార్టీని బారాస పార్టీగా మార్చి దేశ ప్రజలందరికీ నిరంతరం విద్యుత్ నీరు అందించాలని సంకల్పంతో ముఖ్యమంత్రి ముందుకు పోతున్నారని ముఖ్యమంత్రికి అండగా మనందరం నిలవాలని సూచించారు. మూడోసారి విజయం సాధించేలా ప్రతి ఒక్క ప్రతినిధి 50 మందిని ప్రభావితం చేసి నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగిరేలా కృషి చేయాలని తెలిపారు. గత పాలకుల హయాంలో జరగని అభివృద్ధి కేవలం 9 సంవత్సరాల కాలంలో జరిగిందని ప్రస్తుతం గ్రామాలన్నీ సుందరీకరణంగా తీర్చి దిద్దబడ్డాయని ప్రతి గ్రామం నుండి మండల కేంద్రం వరకు అధునాతన సౌకర్యాలతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఘనత కేవలం తెలంగాణ రాష్ట్ర పార్టీకి దక్కిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ప్రతినిధి తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేంతవరకు విశ్రమించకుండా శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పొన్నమనేని బాలాజీ రావు,ఎఎంసి చైర్మెన్ బుర్ర మౌనిక శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్‌రావు,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య ,సింగిల్ విండో చైర్మెన్‌లు జూపల్లి సందీప్‌రావు,కోట వీణ రాజమల్లారెడ్డి,మాజీ ఎంపిపి పాల రామారావు,కన్వీనర్ లు దీకొండ భూమేష్, శ్రీనివాస్‌రెడ్డి,మైలారం నారాయణ,రవికుమార్,ఎఎంసి వైస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు యూత్ గుడుగుల సతీష్, చంద్రమొగిలి,మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వీరగోని సుజాత రమేష్‌గౌడ్,ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఫక్కీర్ యాదవ్, మండలంలోని సర్పంచులు,ఎంపిటిసిలు,ఉపసర్పంచ్‌లు,గ్రామశాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో ప్రజా సమస్యల పరిష్కారం

## అదనపు కలెక్టర్ దాసరి వేణు

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 22 (మనం న్యూస్)ః ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ దాసరి వేణు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ మండలంలోని జనకాపూర్ గ్రామానికి చెందిన బొల్లి నాగరాజు తాను డిగ్రీ వరకు చదివి రోజువారి కూలీగా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, నూతనంగా ఏర్పడిన సమీకృత కలెక్టరేట్ భవనంలో తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం రాజంపేట గ్రామానికి చెందిన తిరుసుల్ల శైలజ తాను కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని, తనకు ఇంటి నివేశ స్థలం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన ఎర్రపోతుల శంకరయ్య తనకు రెబ్బెన మండలం నేర్పెల్లి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూమిలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి విద్యుత్ తీగలను వేశారని, అట్టి స్తంభం విరిగి తీగలు కిందకు వేలాడడంతో వ్యవసాయ సాగు చేసుకోవడం భయాందోళనగా ఉందని, ఇట్టి తీగలను తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం బారెగూడ గ్రామానికి చెందిన రైతులు తమ వ్యవసాయ భూములలో సాగు కొరకు విద్యుత్ సరఫరా అయ్యేందుకు ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్ గత సంవత్సరం వరదల కారణంగా చెడిపోయిందని, దీనివలన సాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని, మరమ్మత్తులు చేయడం లేదా నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం మందగూడ గ్రామానికి చెందిన తుంరం కవిత, జైనూర్



మండలం షేక్ గూడ గ్రామానికి చెందిన ఆత్రం ఇస్రు, పి. సోమురావు తమకు సొంత ఇంటి స్థలం ఉందని ఇల్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకం క్రింద ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. కాగజ్ నగర్ పట్టణం ఇంద్ర మార్కెట్ ప్రాంతానికి చెందిన ముసరిఫ్ హుస్సేన్ తాను గత 11 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నానని, తనకు ఇంటి స్థలం లేదా రెండు పడక గదుల ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# హుజురాబాద్‌లో డ్రై డే

హుజురాబాద్ రూరల్, ఆగస్టు 22 (మనం న్యూస్)ః స్థానిక 6వ వార్డులో కౌన్సిలర్ నల్ల లక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని నివాస ప్రాంతాల్లో పర్యటిస్తూ వినియోగంలోని కూలర్లు, డ్రమ్ములు, ఇంటి పరిసరాల్లో ఉన్న కొబ్బరి బొండాల్లో నీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు చేపట్టారు. డ్రమ్ములు, కుండీల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. అనంతరం లక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యకర వాతావరణం ఉంటుందన్నారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటే దోమలు, తదితర క్రిములు అభివృద్ధి చెందకుండా ఉంటాయని తెలిపారు. నీటి నిల్వ వలన దోమల లార్వాలు అభివృద్ధి చెంది ప్రజలకు తీవ్ర అనారోగ్య సమస్యలు డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రబలే అవకాశమున్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ మాదారపు కిషన్‌రావు, మెప్మా ఆర్పీలు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలి




గోదావరిఖని,ఆగస్టు 22 (మనం న్యూస్): సింగరేణి సంస్థలో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్, క్యాజువల్, స్కీం వర్కర్స్ లుగా పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ కమిటీ

## ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్

పిలుపుతో ఈనెల 21 నుండి 27 వరకు జరుగు ప్రచార ఆందోళనకార్యక్రమాలలో భాగంగా మంగళవారం గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో రాష్ట్ర ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కార్మిక వర్గం క్రియాశీలకంగా పాల్గొందని, ఉద్యమ సమయంలో కానీ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంలో కానీ కార్మిక వర్గానికి రాష్ట్రంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు.రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో 68 అసంఘటిత రంగాల వారికి కనీస వేతన జీవోలు 2016 తర్వాత నేటికీ సవరించలేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా కార్మికులకు వేతనాలు మాత్రం పెరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నోఏళ్ల నుండీ ఎదురు చూస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, క్యాజువల్, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈనెల 29న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాలలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని నరేష్ పిలుపునిచ్చారు. అనంతరం చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎం దుర్గయ్య ,తిప్పని రాంకీ,మర్రి శ్రావన్,శివ కుమార్, పయ్యావుల శ్రీకాంత్,కే మల్లేశం,రఫిక్ , శ్రీనివాస్,సంతోష్ ,వెంకన్న,జనగామ రాజన్న. తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌కె 5ఇంక్లైన్ సిక్కా ప్రతినిధిగా మధునయ్య



మంచిర్యాల, ఆగస్టు 22 (మనం న్యూస్): శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి కాలరీస్ క్లరికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్కే 5 ఇంక్లైన్ రిప్రజెంటేటివులను మంగళవారంఎన్నుకున్నారు. సిక్కా వైస్ ప్రెసిడెంట్ కన్నం సాంబయ్య అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు ముస్కే సమ్మయ్య, ఏరియా కార్యదర్శి శ్రీధర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిట్ రిప్రజెంటేటివ్‌గా వేల్పుల మదనయ్య, అసిస్టెంట్ రిప్రెజెంటేటివ్‌గా రాంపల్లి శ్రీకాంత్, ఏరియా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సుద్దుల సురేష్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో మినిస్ట్రీయల్ స్టాఫ్‌కు సరైన మౌలిక సదుపాయాలు లేవని, దశాబ్దాల కాలం క్రితం సమకూర్చిన టేబుళ్లు, బీరువాలు కుర్చీలు, సిస్టమ్స్ ఉన్నాయన్నారు. ఈ కారణంగా స్టాఫ్ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఆఫీసులో ఇతర డిపార్ట్మెంట్లలో కూడా ఈ సమస్యలు ఉండేవని వాటిని ఈ మధ్య కాలంలోనే యాజమాన్యం పరిష్కరించినట్లు తెలిపారు. కానీ అండర్ గ్రౌండ్ గనులలో ఇంకా పాతకాలం నాటి టేబుళ్లు, కుర్చీలు, సిస్టమ్స్, బీరువాలు, ఫ్యాన్లు ఉన్నాయని అందువల్ల యాజమాన్యం గనులలో కూడా ఈ మౌలిక సదుపాయాలను సమకూర్చాలని కోరారు. ఈ సమస్యను గని మేనేజర్ పరిష్కరించుటకు కృషి చేయాలని కోరుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లాల రవి, ఏరియా ఫైనాన్స్ సెక్రటరీ, సీనియర్ అసిస్టెంట్ సిహెచ్‌పి.బద్రి బుచ్చయ్య, జాయింట్ సెక్రెటరీ ఆర్‌కె 5 గని మినిస్ట్రీయల్ స్టాఫ్ లక్ష్మీపతి, గౌస్, డి.పోషం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖని కళాకారులకు అవార్డులు

గోదావరిఖని,ఆగస్టు 22 (మనం న్యూస్)ః కరీంనగర్ ఫిలిం భవన్ లో జరిగిన కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో గోదావరిఖనికి చెందిన పలువురు కళాకారులు ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. మంగళవారం ప్రపంచ జానపద కళల దినోత్సవం, కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో కరీంనగర్ ఫిలిం భవన్ లో సంస్థ వార్షికోత్సవ వేడుకలు, ప్రాచీన జానపద కళారూపాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ మేయర్ వై.సునీల్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కవులు, కళాకారుల పాత్ర గణనీయమైందన్నారు. పాశ్చాత్య నాగరికత, సంస్కృతి మోజులో కనుమరుగవుతున్న ప్రాచీన జానపద కళారూపాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పలు కళారంగాలలో విశిష్ట సేవలందించిన కళాకారులను ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సత్కరించి, అవార్డులను ప్రదానం చేసారు. ఖనికి చెందిన బహుముఖ ప్రజ్ఞాశాలి, వ్యాఖ్యాత, కళాకారుడు మేజిక్ రాజాకు వేదిక వాచస్పతి, కనకం రమణయ్య బృందానికి గద్దర్ గొంగడి రాష్ట్రస్థాయి పురస్కారాలు, ఠాకూర్ ధన్ సింగ్,




మామిడి ఐలయ్య, పుల్ల లక్ష్మీనారాయణ, నాగుల శ్రీనివాస్, గద్దల శశిభూషణ్, మాదరి శ్రీనివాస్, కటుకోజ్వల పద్మ వినోద్ తదితరులు గ్రామీణ కళా జ్యోతి అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత అనంతరెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు గుండ్ర కృపాదానం, సల్వాజీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు బిజెపి

### డాక్టర్ ఎడమల శైలేందర్ రెడ్డి



జగిత్యాల ఆగస్ట్ 22 ( మనం న్యూస్): జగిత్యాల నియోజకవర్గం సారంగాపూర్ మండలం తన స్వగ్రామమైన రేచపల్లి గ్రామం లచ్చ నాయక్ తండ లో గడప గడపకు బిజెపి అనే కార్యక్రమాన్ని శైలెందర్ రెడ్డి నిర్వహించారు. తండా వాసుల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఇప్పటికి ముగ్గురు ఎమ్మెల్యే లు మారినా తమ బ్రతుకులు మారలేదని, రోడ్లు, డ్రైనేజ్ లు లేవని, పింఛన్లు కూడా సరిగా అందడం లేదని తండా వాసులు ఆవేదన వ్యక్తంచేశారు . ఊరికి బస్సు సౌకర్యం లేదని ఉన్న బస్సును కరోనా కాలం నుంచి నిలిపివేశారని రైతుల కష్టాలు వర్ణనాతీతంఅని అన్నారు. ప్రతి గడపలో కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ రానున్న రోజుల్లో జగిత్యాల గడ్డమీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలని తన వంతుగా నియోజకవర్గాన్ని మొత్తం పర్యటిస్తూ భారతీయ జనతా పార్టీ విజయానికి ప్రజలందరూ సహకరించాలని డా. శైలెందర్ రెడ్డి కోరారు. ఆయన తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



వేములవాడ టౌన్, ఆగస్ట్ 22 (మనం న్యూస్): సినీహీరో చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం వేములవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం ఏరియా హాస్పిటల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు అరుణ్ తేజచారి 81వ సారి, అల్లు అర్జున్ జిల్లా అధ్యక్షులు శీలం విజయ్ యాదవ్ 11వ సారి, గంగా శ్రీకాంత్ రెండో సారి, సంతోష్ ఏడవ సారి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఇంచార్జ్ మారం ప్రవీణ్ పప్పీ, రామ్ చరణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుంకరి అంజిబాబు, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు వడ్లకొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కేకే మహేందర్ రెడ్డి న్యాయవాదుల లీగల్‌సెల్ మద్దతు



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 22, (మనం న్యూస్): సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డికి మంగళవారం న్యాయవాదుల లీగల్‌సెల్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి సిరిసిల్లలో భారీ మెజారిటీతో కేజీ మహేందర్ రెడ్డిని గెలిపిస్తామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తుమ్మల కళ్యాణ్, చక్రవర్తి, అల్లూరి చంద్రశేఖర్, జి భగవాన్, టి అనిల్, ఏ శేఖర్, కరుణాకర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసం అధికారుల బదిలీలు సరికాదు

### కార్మిక సంఘాల జేఏసీ నాయకులు

మందమర్రి, ఆగస్టు 22 (మనం న్యూస్)ః రాజకీయ లబ్ధి కోసం అధికారుల బదిలీలు చేయడం సరైంది కాదని, తమకు అణకువగా లేరనే ఉద్దేశంతో అధికారులను బదిలీలు చేయించడంపై కార్మిక జై సంఘాలు మండిపడ్డారు. మంగళ వారం సింగరేణి కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో కళ్యాణఖని ఉపరితల గని పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేవలం కార్మిక సమస్యలపైనే కాకుండా సమర్థవంతమైన అధికారుల అకారణ బదిలీ పై గల కారణాలను కార్మికులకు తెలియజేయడంలో కలిసి వచ్చే సంఘాలను కలుపుకుపోతూ ఉంటే జీర్ణించుకోలేక అధికారులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించడంలో ఏవిధంగా సరైందో చెప్పాలన్నారు. అంతే కాకుండా తాము చెప్పినట్లు వినలేదని అధికారిగా తన పని చేసుకో పోతున్న తీరును జీర్ణించుకోలేక రాజకీయంగానే కక్షగట్టి జిఎం గారిని బదిలీ చేశారని ఆరోపించారు. ముఖ్యంగా క్వార్టర్ ఆక్రమణలపై ఉక్కు పాదం మోపి రాజకీయ ఒత్తిడితో క్వార్టర్లు గాని ఇతర పైరవీలు గాని చేయకుండా తన పని తాను చేసుకు పోతుంటే రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎదురు దెబ్బ తగిలే అవకాశం ఉన్నదని తమకు అనుగుణంగా లేరని గ్రహించి గతంలో సి ఎం ఓ ను బదిలీ చేయించినట్లు ఇప్పుడు మందమరి ఏరియా జిఎం ను బదిలీ చేయించడం జరిగిందన్నారు. ఈ బదిలీపై అధికారుల సంఘం స్పందించకపోయినా



బాధ్యతగల కార్మిక సంఘాలుగా కార్మికులకు బదిలీ వెనుక రాజకీయ కారణాలను తెలియజేస్తామని రానున్న ఎన్నికల్లో సింగరేణిలో రాజకీయ జోక్యం తగ్గించే విధంగా కార్మికులు ఆలోచించి ఓటు వేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి దేవి భూమయ్య , హెచ్ ఎం ఎస్ పార్వతి రాజరెడ్డి, సిఐటియు సాంబార్ వెంకటస్వామి, అల్లి రాజేందర్, రాజమల్లు బి ఎం ఎస్ రజనీకాంత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## మైనంపల్లి దిష్టిబొమ్మ దగ్ధం

హుజురాబాద్ రూరల్, ఆగస్టు 22 (మనం న్యూస్)ః రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డి మాండ్ చేస్తూ బిఆర్ఎస్ శ్రేణులు మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో హనుమంతరావు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ములుగు పూర్ణచందర్, చందమల్ల బాబు, కౌన్సిలర్ ముక్క రమేష్, కౌన్సిలర్ అపరాధా ముత్యం రాజు, కౌన్సిలర్ మక్కపల్లి కుమార్, కౌన్సిలర్ శివ, పంజాల సతీష్, నల్ల బాలరాజు, తులసి లక్ష్మణమూర్తి, మోరే మధు, శివ , జంగా అనిల్, మొక్కపల్లి రమేష్, బన్నీ, ప్రదీప్ రవి, రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా నవీన్



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 22 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధిగా పెద్దూరు గ్రామానికి చెందిన బరకం నవీన్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మంగళ వారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ, అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న నవీన్ ను గుర్తిస్తూ అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. అనంతరం బరకం నవీన్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయం, సీనియర్ నాయకులు గర్రెపల్లి ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజా బహద్దూర్ వెంకట్ రాంరెడ్డి సేవలు మరువలేనివి

### ఓసి జెఏసి నేత పోలాడి రామారావు



కరీంనగర్, ఆగస్టు22( మనం న్యూస్): విద్యా, ఉపాధి రంగాల్లో ఓసి ల్లోని పేదలకు తెలంగాణా రాష్ట్ర వైతాళికుడు సంఘ సంస్కర్త రాజా బహద్దూర్ కోత్వాల్ వెంకట్రామిరెడ్డి సేవలు మరువలేనివి ఓసి జెఏసి జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు అన్నారు .వెంకట్రామిరెడ్డి జయంతి సందర్భంగా కరీంనగర్ పట్టణ ఎస్ అర్ ఆర్ కాలేజ్ చౌరస్తా వద్ద గల వెంకట్రామిరెడ్డీ విగ్రహానికి పోలాడి రామారావు నాయకుల తో కలిసి పూలమా లలు వేసి నివాళులర్పించారు.ఆనంతరం సమా ఖ్య కార్యాలయంలో వెంకట్ రామ్ రెడ్డీ జ యంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రామారావు మాట్లాడతూ ద శాబ్దాల క్రితం హైదరాబాద్ లో స్వంతంగా రెడ్డీ కాలేజ్, రెడ్డీ హాస్టల్ ఏర్పాటు చేసి అన్ని వర్గాల పేదలకు ఉచితంగా విద్య, హాస్టల్ సౌకర్యం కల్పించి వేలాది మంది ఉన్నతి కి తోడ్పడిన గొప్ప మహనీయుడు వెంకట్ రామ్ రెడ్డీ అని కొనియాడారు.ముఖ్య మంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీల మేరకు రెడ్డి పేదల సంక్షేమం, ఇతర ఓసి పేదల అభ్యున్నతి కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పెండ్యాల కేశవ రెడ్డి, ఉ ట్కూరి రాధాకృష్ణారెడ్డి ,జున్నూతుల రాజిరెడ్డి, పెంద్యాల రాంరెడ్డి, నల్లా కొండాల్ రెడ్డీ, ఏనుగు చొక్కా రెడ్డి, చింతిరెడ్డి రమణా రెడ్డి, కర్క అనంత రెడ్డి, బండ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులుగా కిషోర్ రెడ్డి



తిమ్మాపూర్, ఆగస్టు 22 (మనం న్యూస్)ః మానకొండూరు నియోజకవర్గ ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షుడిగా మానకొండూరు మండలంలోని కొండ పలకల గ్రామానికి చెందిన మాడ కిషోర్ రెడ్డి నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్య క్షులు బల్మూరి వెంకట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాడ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్య నారాయణ, ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రితేష్ రావు, జిల్లా అధ్యక్షులు అనిల్ తో పాటు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గంగుల అఫిడవిట్ కేసులో బండి సంజయ్ మౌనంగా ఎందుకుంటున్నారు..?

- కోర్టుకు హాజరుకాకపోవడం వెనుక మతలబేంటి..?
- బండి సంజయ్ ప్రజలకు సమాధానం చెప్పాలి
: ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోజిరెడ్డి




కరీంనగర్, ఆగస్టు 22 (మనం న్యూస్): ఎన్నికల సందర్భంగా సమర్పించిన అఫిడవిట్‌లో ఆస్తులను చూపించలేదని పేర్కొంటూ మంత్రి గంగుల కమలాకర్‌పై 2018 ఎన్నికల తర్వాత కేసు వేసిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ ఇప్పుడెందుకు మౌనంగా ఉంటున్నారని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి ప్రశ్నించారు. ఈ కేసు విషయంలో ఇప్పటికి మూడు సార్లు న్యాయస్థానం ముందుకు హాజరుకాకుండా వ్యవహరిస్తోన్న బండి అసలు మతలబేంటని, ఈ కేసును నీరుగార్చేందుకే ఆయన ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జోజిరెడ్డి మాట్లాడుతూ గంగులపై గతంలో వేసిన కేసు విషయంలో సంజయ్ పలు వాయిదాలు కోరుతుండడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు క్రాస్ ఎగ్జామినేషన్ కోసం కోర్టు నియమించిన కమిషన్ ముందు సంజయ్ ఎందుకు హాజరుకాలేదని ప్రశ్నించారు. అదే విధంగా గతంలో రెండు సార్లు కూడా కోర్టుకు హాజరుకాకపోవడం పట్ల మంత్రి గంగులను ఈ కేసు నుంచి తప్పించాలన్న ఉద్దేశ్యముందా అనే అనుమానాలు తలెత్తుతున్నాయని వ్యాఖ్యానించారు.

ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు గంగుల, బండిలు ఎన్నికల్లో నిలుస్తూ అంతర్గతంగా కుదుర్చుకున్న ఒప్పందం తోనే అటు కోర్టును ఇటు ప్రజలను మభ్య పెడుతున్నారని జోజిరెడ్డి ఆరోపిం చారు. ఇప్పటికైనా ప్రజలు వీరిద్దరి రహస్య ఒప్పందాన్ని గ్రహించి రాబోయే ఎన్నికల్లో తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావే శంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు ముత్యాల విజయ్ కుమార్, పెద్దెల్లి శేఖర్, శంకర్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎంపిపి రాణి సురేందర్ రెడ్డి ఆర్థిక సహాయం



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 22 (మనం న్యూస్): హుజురాబాద్ మండలం లోని చెల్పూర్ గ్రామంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను ఎంపిపి రాణి సురేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎండి. మహబుబ్ అలీ, సమ్మెట విజయ, అల్లి కొమురయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా వారి కుటుంబాలని పరామర్శించి ఐదు వేల రూపాయల చొప్పున నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు సదానందం, రమేష్, రాకేష్, సంపత్, అశోక్, చంద్రమౌళి, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## రసమయి హ్యాట్రిక్ విజయం ఖాయం

### బిఆర్ఎస్ నాయకులు మొలుగూరి శ్రీనివాస్‌గౌడ్



శంకరపట్నం, ఆగస్టు 22 (మనం న్యూస్): రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రాబోయే ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని మండలంలోని తాడికల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మొలుగూరి శ్రీనివాస్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. రసమయికి మూడోసారి మానకొండూరు నుంచి పోటీ చేసే అవకాశం కల్పిస్తూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రకటించిన నేపథ్యంలో ఆయన హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం రసమయి బాలకిషన్‌ను కలిసిన శ్రీనివాస్ గౌడ్ గులాబీ కుంకుమ తిలకం దిద్ది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటన నడిపిస్తోన్న బాలకిషన్‌నే ప్రజలు మరోసారి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి ఆయన చేస్తోన్న కృషి మరోసారి రసమయికి ఘన విజయాన్ని అందించనుందన్నారు.

## కొప్పులకు శుభాకాంక్షలు తెలిపిన మండల బిఆర్ఎస్ నాయకులు



వెల్గటూర్, ఆగస్టు 22 (మనం న్యూస్): బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ధర్మపురి నియో జకవర్గ స్థానం నుంచి మరోసారి పోటీ చేసే అవ కాశం మంత్రి కొ ప్పుల ఈశ్వర్‌కు క ల్పిస్తూ ప్రకటించ డాన్ని హర్షిస్తూ మంగళవారం ఎండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో ఖాయకులు కరీంనగర్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొప్పులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏలేటి కృష్ణారెడ్డి, మారం జలంధర్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ గూడ రామ్ రెడ్డి, నాయకులు జగన్మోహన్ రెడ్డి, చుంచు మల్లేష్, గొల్లపల్లి రాజు, పడిదం వెంకటేష్, గాదం భాస్కర్, గంధం తిరుపతి, సంఘ రమేష్, సుధ గోని శ్రీనివాస్, మ్యాన రాయమల్లు, పడిదం మొగిలి, రామగిరి మల్లేష్, అరెల్లి బాబురాజు, కాటు రవి, రాజేష్, ఆనంద్, రవి, నరేష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే ఎంప్లాయ్ హెల్త్ కార్డ్స్,పిఆర్‌సి,ఐఆర్ ప్రకటన

### పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్



సుల్తానాబాద్,ఆగస్టు 22 మనం న్యూస్ : పిఆర్‌టియుటిఎస్ సుల్తానాబాద్ మండలశాఖ ఆధ్వర్యంలో 2023 సంవత్సరానికి సంబంధించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కర్రు సురేష్ ,పిఆర్‌టియుటిఎస్ జిల్లా ప్రెసిడెంట్,పెద్దపల్లి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వం ఐఆర్(ఇంటరిమ్ రిలీఫ్) ప్రభుత్వం నుండి పిఆర్సి,ఐఆర్ ప్రకటన,హెల్త్ కార్డ్సు గురించి స్పష్టమైన హామీ లభించదు అని తెలియజేశారు. బదిలీలు,ప్రయోషన్లు పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే మంజూరు చేయాలని,కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలో నూతన హెచ్‌ఆర్ఏ అమలు అయ్యాలా చర్యలు తీసుకోవాలని,ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని పండిత్,ఈటీల అప్ట్రేడేషన్ సమస్యను,కేజీబీవీ పాఠశాలలో మోడల్ స్కూల్ పాఠశాలలో సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని కోరారు. సిపిఎస్‌ను అంతం చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని,317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను తమ సొంత జిల్లాకు వచ్చే విధంగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షులు మిట్టపల్లి యుగంధర్,ప్రధాన కార్యదర్శి వై.మహేశ్వర్,రాష్ట్ర నాయకులు పెద్దపల్లి లచ్చన్న,వి.రఘునందన్,పిట్టల రవీందర్, రాజేంద్రప్రసాద్,పులి శ్రీనివాస్‌రెడ్డి, కుమారస్వామి ,కోట్టేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారిణిని అభినందించిన అథ్లెటిక్ అసోసియేషన్




వెల్గటూర్, ఆగస్టు 22(మనం న్యూస్): తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని గోల్కొండ ఆర్టిలరీ ఆర్మీ సెంటర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి మిడిల్ డిస్టెన్స్, లాంగ్ డిస్టెన్స్ పరుగు పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఎండ పల్లి మండలం గుల్లకోట గ్రామ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని వనం అఖిలను జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి అభినందిం చారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 800 మీటర్ల పరుగు పందెంలో అండర్ 16 కేటగిరీలో పాల్గొని ప్రతిభ చూపిన అఖిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుల్లకోట జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు శారద , పిఇటి మహేష్, ఉపాధ్యాయ బృందం, సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి, ఎంపిటిసి సభ్యులు గొల్లపల్లి శ్రీజ మల్లేశం, ఉప సర్పంచ్ శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ లో ఉచిత వైద్య శిబిరం



సుల్తానాబాద్,ఆగస్టు 22 మనం న్యూస్ : గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.సృజన్ ఆధ్వర్యంలో మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల రోడ్ జవహార్‌నగర్‌లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మొత్తం 117 మందికి ఓపి,బిపి,షుగర్ పరీక్షలు అలాగే అనారోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. అవసరం ఐన వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపు లో డా.సృజన్, డా.ఉదయ్ ,డా. శ్రీజ, సూపర్‌వైజర్లు వెంకటరెడ్డి,విజయ,లక్ష్మీ,సరళ,ఎఎన్ఎం శారధ, ఆశాలు సుజాత,స్వప్న,సుగుణ,స్వరూప,కోమల పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు



సుల్తానాబాద్,ఆగస్టు 22 మనం న్యూస్ : మండల పాత్రికేయులు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎమ్మెమల్యేను కలిసి పూల మొక్కను అందించారు. అనంతరం పాత్రికేయులు కు నివేషణ స్థలాలు కేటాయించాలని వినతి పత్రాన్ని అందించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రశేఖరరావు పాత్రికేయులకు నివేషణ స్థలాలు గృహాలు అందిస్తామని తెలుపడంతో స్థానిక ఎమ్మెల్యేను కలిసి నివేషణ స్థలాలకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పెగడ చందు,అడ్డగుంట రాజేందర్‌గౌడ్,బైరగోని రవీందర్ గౌడ్ ,న్యాతరి శ్రీనివాస్,తిరుపతి,మంద నాగార్జున,మెరుగు యాదగిరి, బోయిని వినోద్,మంద శ్రీనివాస్,కల్లేపల్లి దేవేందర్,సుమన్,కట్ట సత్యం,గోపి,ఓంకార్‌లతో పాటు పలువురు ఉన్నారు.

# బైకు ర్యాలీని విజయవంతం చేయండి

### ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్

ముత్తారం,ఆగస్టు 22 మనం న్యూస్ : మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ పుట్ట మధుకు ముచ్చటగా మూడవసారి మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా పుట్ట మధుకర్ మొదటిసారి మంథనికి విచ్చేస్తున్న సందర్భంగా మదన్నకు ఘనస్వాగతం పలికేందుకు కమాన్‌పూర్,గొల్లపల్లి నుంచి మంథని వరకు బుధవారం జరిగే బైకు ర్యాలీని విజయవంతం చేయాలని ఎంపిపి జక్కుల ముత్తయ్యపటేల్ కోరారు.ఉదయం 9 గంటలకు మండలంలోని ప్రజాప్రతినిధులు,నాయకులు,అభిమానులు సకాలంలో గొల్లపల్లి వద్దకు హాజరుకావాలని ఆయన కోరారు.

# ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి రాజేశ్వరి

మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 22 (మనం న్యూస్): 2023 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమశాఖ ద్వారా విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే మైనారిటీ విద్యార్థుల నుండి విదేశీ విద్యా పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. 2023 సంవత్సరం (స్ప్రింగ్ సీజన్) ప్రవేశాలకు సంబంధిత విదేశీ విద్యాలయాలలో పోస్టు గ్రాడ్యుయేట్, డాక్టోరల్ కోర్సులు చదివేందుకు స్కాలర్షిప్, ఫైనాన్షియల్ అసిస్టెన్స్ మంజూరు కొరకు అర్హత గల మైనారిటీ విద్యార్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అన్ని అర్హత ప్రమాణాలుండి, విదేశీ విద్యాలయాలలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు ఆన్లైన్లో డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.తెలంగాణ ఈపాస్.సిజిజి.జివోవి.ఇన్ అనే వెబ్‌సెట్ ద్వారా సెప్టెంబర్ 21వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నిర్ణీత సమయంలో వివిధ పథకాల

# దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలి

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్**

**- ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ**

**- జూలపల్లి,ఎలిగేడు తహసీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేసి పరిశీలించిన అదనపు కలెక్టర్**



ఎలిగేడు,ఆగస్టు 22 మనం న్యూస్ : నిర్ణీత సమయంలో వివిధ ప్రభుత్వ పథకాల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ అన్నారు. మంగళవారం జూలపల్లి,ఎలిగేడు మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాలను అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తనిఖీ చేశారు. జూలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రికార్డు గదిని,కార్యాలయం పరిశీలించిన అనంతరం గృహలక్ష్మి,ప్రభుత్వ ఉత్తర్వు 58, 59 కింద దరఖాస్తులు,పెండింగ్ ధరణి దరఖాస్తులుపై చర్చించారు. జూలపల్లి మండలంలో గృహలక్ష్మి కింద వచ్చిన దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తిచేయాలని,ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా అర్హుల జాబితాను ఎంపిక చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 కింద మొదటి దశలో అర్హత సాధించిన దరఖాస్తుదారులు రుసుము చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జూలపల్లి మండలంలో ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58,59 కింద రెండవ దఫా వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి లబ్దిదారులను ఎంపిక చేయాలని అన్నారు. మండల పరిధిలో పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరితగతిని పరిష్కరించాలని,గ్రామాల వారీగా ఉన్న భూ సమస్యల వివరాలు సేకరించి త్వరగా పరిష్కారం అయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం ఎలిగేడు మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్,గృహలక్ష్మి,ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58,59,పెండింగ్ ధరణి దరఖాస్తులపై అధికారులతో సమీక్షించారు. ఎలిగేడు తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా జూనియర్ అసిస్టెంట్‌గా,రికార్డు అసిస్టెంట్‌గా విధులలో చేరిన ఉద్యోగులకు అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపి,ప్రజల సమస్యల పరిష్కారంలో,ప్రభుత్వ కార్యక్రమాల అమలులో పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట జూలపల్లి తహసీల్దార్ మహమ్మద్ బషీరుద్దీన్,ఎలిగేడు తహసీల్దార్ స్వర్ణ,కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ గొర్రెలు సబ్సిడీ రూ.55 లక్షలు

### సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



రామగిరి,ఆగస్టు 22 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన గొర్రెలకు రూ.55,12,500 లు చెల్లించడం జరిగిందని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. మంగళవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావుతో పాటు మండల పశువైద్యాధికారి యారవ దుర్గాప్రసాద్ లు 6 గురు లబ్ధిదారులకు గొర్రెలను అందజేశారు. గతంలో రత్నాపూర్ లో మొదటి ఫేస్ కింద 55 యూనిట్ల గొర్రెలను అందజేయడం జరిగిందని,రెండవ విడతలో 72 మంది లబ్ధిదారులు ఉండగా 42 మంది లబ్దిదారులు రూ.43,750 చొప్పున డిడిలు చెల్లించారు. దీనిలో ప్రభుత్వం రూ.1,31,250 లు సబ్సిడి క్రింద చెల్లించింది. 42 మందికి రూ.55,12,500 లను సబ్సిడి కింద కేసీఆర్ కేసీఆర్ గొర్రెల పథకంను లబ్ధిదారులు పొందడం జరిగింది. దీనిలో ఒక్కొక్క లబ్ధిదారునికి 20 గొర్రెలు,1 పొట్టేలును అందించడం జరిగిందన్నారు. లబ్ధిదారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా నుండి మాచర్ల నుండి వీటిని కొనుగోలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ సహకారంతో లబ్దిదారులకు ఈ గొర్రెల పథకం అందించడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారులు మేడగొండ లస్మయ్య, ఉడుత రవి,ఉడుత మల్లయ్య,జక్కుల రాజేష్ ,కొండవేన సన్ని ప్రసాద్,కొందవేన స్వరూప లకు గొర్రెలు అందించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పెండ్లి రమ్య,యాదవ సంఘం అధ్యక్షుడు జక్కుల అజయ్,గెల్లు శేఖర్,వెటర్నరీ అసిస్టెంట్ అత్తే మల్లికార్జున్,గోపాల మిత్ర జక్కుల శ్రీనివాస్,మేకల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమానికి

# అధిక ప్రాధాన్యత

### జీఎం ఆర్జీ-3 ఎన్.సుధాకరరావు



రామగిరి,ఆగస్టు 22 మనం న్యూస్ : సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని జీఎం ఆర్జీ-3 ఎన్.సుధాకరరావు అన్నారు. మంగళవారం సెంటినరీకాలనీలోని పబ్లిక్ పార్క్ నందు నూతనంగా 2.52 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఓపెన్ స్టేజ్ (వేదిక)కు భూమి పూజ చేశారు. అదే పార్క్ లో 806 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన మరుగు దొడ్లు (టాయిలెట్స్) కూడా ఆర్జీ-3 జిఎం ఎన్,సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,సింగరేణి సంస్థ యాజమాన్యం బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా సంక్షేమం విషయంలో కూడా ముందు ఉంటుందని,కాలనీవాసులు,పరిసర ప్రాంతాల ప్రజలు ఈ పార్క్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాలనీ వాసులు మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ పార్కులో కావలసిన సౌకర్యాలు అందించడానికి సంస్థ యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ శంకరయ్య,అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వరరావు,సివిల్ డిజిఎం పద్మరాజు,డివైపిఎం ఎం.రవీందర్‌రెడ్డి,సీనియర్ సెక్యూరిటీ అధికారి ఈ.లక్ష్మీనారాయణ,ఏఐటియు సి ప్రతినిధి ఎం ఆర్‌సి రెడ్డి,హెచ్ ఎం ఎస్ ప్రతినిధి మధునయ్య,బిఎంఎస్ ప్రతినిధి,మామిడి స్వామి,డివైపిఎం శ్రీహరి,సివిల్ డివైఎస్ ఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తులకు జీవం బిసి బంధు పథకం

## ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, ఆగస్టు 22 (మనం న్యూస్): సీమాంధ్ర పాలనలో ఎలాంటి సాయం లేక నిర్వీర్యమైన కులవృత్తులకు జీవం పోయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ బిసి బంధు పథకానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్పష్టం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 53 మందికి బిసి బంధు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కులవృత్తులపై ఆధారపడిన పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల సాయం అందించడం జరుగు తుందని పేర్కొన్నారు. దేశ చరిత్రలో కూడా ఏ రాష్ట్రం ఇప్పటి వరకు కులవృత్తిదారులకు నయాపైసా సాయం చేయలేదని, తెలంగాణ సీఎం కేసీఆర్ కులవృత్తిదారులకు లక్ష సాయం అందించి ఆదుకుం టున్నారని పేర్కొన్నారు. బీసీ బంధు పథకం నిరంతర ప్రక్రియ అని, వచ్చే నెలలో కూడా బీసీ బంధు చెక్కులను లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతున్నదని వివరించారు. కేవలం ఎన్నికల కోసం బీసీ బంధు ఇవ్వడంలేదని, కులవృత్తులను ఆదుకోవడం కోసం బీసీ బంధు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వం పై బురదజల్లడం మానుకుని దమ్ము ఉంటే బీసీలకు 50వేల చొప్పున సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బీసి సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పి వైస్ చైర్మెన్ సిద్ధం వేణు, ఇల్లంతకుంట వైస్ ఎంపీపి సుధగోని శ్రీనాథ్ గౌడ్, బీ.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

### సందడిగా క్యాంపు కార్యాలయం...అభినందనల వెల్లువ...

మానకొండూర్ బీ.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డా.రసమయి బాలకిషన్ కు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో మంగళవారం నియోజకవర్గ క్యాంపు కార్యాలయం పూర్తిగా సందడిగా మారింది. ఈ కార్య క్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీ.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ నాయిని వెంకట్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి తో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్య కర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో క్యాంపు కార్యాలయానికి చేరుకొని రసమయి కి శుభాకాంక్షలు తెలుపుతూ తమ మద్దతు తెలిపారు.



# ఘనంగా రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 22 (మనం న్యూస్): రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి 154 వ జయంతి వేడుకలను మంగళవారం రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కూర అంజిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం అంజిరెడ్డి మాట్లాడుతూ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి ఆశయ సాధన దిశగా ప్రతి రెడ్డి కులస్తుడు ముందుకు సాగాలని, అప్పుడే రెడ్డిలు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. నాటి కాలంలోనే చదువు యొక్క ప్రాముఖ్యత తెలుసుకున్న వెంకటరామి రెడ్డి ఎంతోమంది నిరుపేద రెడ్డి కులస్తులకు చదువు చెప్పిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. రెడ్డి జాతి గర్వపడే విధంగా ప్రతి రెడ్డి చదివే ప్రామాణికంగా ముందుకు సాగాలన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెడ్డిలలో ఐక్యతకు కొదవలేదని, మనం తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చని నమ్మకం కలిగిందన్నారు. రెడ్డి జాతి అన్ని రంగాల్లో ముందడుగు వేయాలంటే రెడ్డి కార్పొరేషన్ ఏకైక మార్గమని, అది సాధించుకునే దిశగా ప్రతి రెడ్డి ముందడుగు వేయాలని అంజిరెడ్డి పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాజా బహదూర్ వెంకటరామి రెడ్డి విగ్రహ ఏర్పాటుకు కృషి చేద్దామని అన్నారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రెడ్డి మాట్లాడుతూ మన ఐక్యతను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్లలో 5 ఎకరాల స్థలాన్ని అక్కడ నిర్మించే భవనానికి నిధులు కేటాయించడం జరిగిందని, రానున్న రోజుల్లో మరిన్ని అవసరాల్ని తీర్చుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఒక పిలుపుతో ఎంతమంది తరలిరావడం మన ఐక్యతకు నిదర్శనం అని, రానున్న రోజుల్లో నిరుపేద రెడ్డిల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరం పాటుపడదామని పిలుపునిచ్చారు. సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న ఎల్లారెడ్డిపేట సర్పంచ్ నేవూరి వెంకటరెడ్డి కి జాతీయస్థాయి అవార్డు రావడానికి హర్షిస్తూ పలువురు అభినందించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పదవ తరగతి ఫలితాలలో 10 జిపిఎస్ సాధించిన తొమ్మిది మంది రెడ్డి విద్యార్థులకు, ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించిన 14 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దూరి రామ్ రెడ్డి, కోర్ కమిటీ సభ్యులు కూర్మాని లింగారెడ్డి, ఏనుగు మనోహర్ రెడ్డి, నీవూరి వెంకట్ రెడ్డి, కనమేని చక్రధర్ రెడ్డి, పాతూరి మహేందర్ రెడ్డి, పొన్నాల బాల్రెడ్డి, ఎద్మల తిరుపతి రెడ్డి, పాశం రాజేందర్ రెడ్డి, బాణాపురం రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, సతీష్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, మడుపు ప్రమోదరెడ్డి, కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, జలజ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మల్లారెడ్డి, నాగిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, జిల్లా రెడ్డి సంఘం మహిళా అధ్యక్షురాలు నేవూరి మమతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల సంగ్రామానికి సిద్ధం కావాలి

## ఎఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్

తిమ్మాపూర్, ఆగస్టు 22 (మనం న్యూస్): రాబోయే ఎన్నికల సంగ్రామానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని ఎఐసిసి కార్యదర్శి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు క్రిస్టోఫర్ తిలక్ పిలుపునిచ్చారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి సాయిరాం గార్డెన్స్‌లో మానకొండూరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, పిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో అధికారానికి తీసుకురావడానికి ప్రతి ఒక్క కార్యకర్త వంద రోజుల పాటు అహర్నిషలు కష్టపడాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు చెబుతూ గ్రామాల వారిగా చైతన్య పరచాలని, బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో పేద ప్రజలకు న్యాయం జరగలేదని, బిఆర్ఎస్, బిజెపి రెండు ఒకటేనన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగరంలో పదివేల మొక్కలు నాటాలి



## - పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో అటవీ పునఃసృష్టి జరిగింది : సిఎం కార్యాలయ ఓఎస్డి ప్రియాంక వర్గీస్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 22 (మనం న్యూస్)ః కరీంనగర్ నగరంలో పది వేల మొక్కలను నాటేలా ప్రణాళికను రూపొందించి వెంటనే అమలు చేయాలని సియం కార్యాలయ ఓఎస్డి ప్రియాంక వర్గీస్ తెలిపారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రం పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లోని యాదాద్రి మెడల్ ప్లాంటేషన్, తిమ్మాపూర్ మండలం మహత్మనగర్ లోని సంపద వనాన్ని కలెక్టర్, సిపి, అటవీ ఇతర శాఖ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. మొదటగా జిల్లా కేంద్రంలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన యాదాద్రి మెడల్, మియావాకి ప్లాంటేషన్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు ముందు నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో యాదాద్రి మోడల్, మియవాకి ప్లానిటేషన్ లతో అటవీ ప్రాంతంగా పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో పునఃసృష్టి జరిగిందన్నారు. అటవీ ప్రాంతాన్ని తలపించేలా పెరిగిన మొక్కలను చూసి ఆనందాన్ని వ్యక్తం చేయడంతో పాటు అక్కడ ఫొటోలను దిగి, తన ఫోన్ లో ఫోటోలు తీసుకున్నారు.

మియావాకి ప్రాంతంలో పిచ్చి మొక్కలను తొలగించాలని ఈ ప్రాంతంలో ఎక్కడ కూడా గ్యాప్ లేకుండా అవసరమైన మొక్కలను తెప్పించి నాటి అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అటవీ ప్రాంతాలు తరిగి పోవడం వలన కలిగే నష్టాలను గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి వివరిస్తుంటారన్నారు. అటవి ప్రాంతాలను అభివృద్ధి పరచడంతో పాటు, మొక్కలతో పచ్చని ప్రాంతంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా నిరంతం కృషిచేస్తూ అందరికి మార్గనిర్దేశనం చేస్తుంటారని తెలిపారు. అనంతరం పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో ఆర్చరి శిక్షణ తీసుకుంటున్న బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థిని హంసికను అభినందించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం మహత్మనగర్ లోని సంపదవ నాన్ని సందర్శించారు. సంపద వనాల్లో నాటిన ప్రతి మొక్క సంరక్షించబడాలని, జిల్లాలోని దశాబ్ది సంపద వనాల వివవరాలు అధికారుల ద్వారా అడిగి తెలుసుకొవడంతో పాటు జిల్లా వ్యాప్తంగా 18 చోట్ల 32 ఎకరాలలోని దాదాపు 20వేల మొక్కలకు పురుగులు పట్టి పాడవకుండ ఆరోగ్యకరంగా ఎదిగేలా జిల్లాలోని ప్రతి సంపదవనానికి ఉద్యాన మరియు అటవీ శాఖల అధికారులను ఇంచార్జి లుగా నియమించాలని తెలిపారు. సర్పంచ్ జక్కని శ్రీవాణి తో మాట్లాడుతు, గ్రామానికి సంపదను సృష్టించే సంపద వనాలను మీరే సంరక్షించుకోవాలని, మొక్కలకు పురుగులు పట్టి పాడవకుండా మందులను చల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి.గోపి, పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా అటవీ అధికారి సి.హెచ్. బాలామణి, డిఆర్డిఓ శ్రీలత, సర్పంచ్ కనకయ్య, ఫారెస్ట్ రెంజ్ ఆధికారి శ్రీనివాస్, సర్పంచ్ జక్కని శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన రసమయి

### విజయం ఖాయమన్న గులాబీ బాస్



తిమ్మాపూర్, ఆగస్టు 22 (మనం న్యూస్)ః మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్ సిఎం కెసిఆర్‌ను హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కెసిఆర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి మూడోసారి తనకు పోటీ చేసే అవకాశాన్ని కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముచ్చటగా మూడోసారి విజయం సాధిస్తావని, భారీ మెజార్టీ రాబోతుందని సిఎం కెసిఆర్, రసమయి భుజం తట్టి ఆశీర్వదించారు.



## మద్యానికి బానిసై ఆత్మహత్య

లక్షెట్టిపేట్, ఆగస్టు 22 (మనం న్యూస్): మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన మగ్గిడి రాజ్ కుమార్ (35) ఇంట్లో ఉరి వేసుకుని మంగళవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఎస్.లక్ష్మణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు ఆటో డ్రైవర్ గా పని చేసే రాజ్‌కుమార్ భార్యతో గత నాలుగు నెలల క్రితం గొడవ కావడంతో పుట్టింటికి వెళ్ళిపోయిందన్నారు. అప్పటి నుండి రాజు కుమార్ మద్యానికి బానిసయ్యాడన్నారు. అదే క్రమంలో సోమవారం రాత్రి ఇంటికి వచ్చి తన గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని వేసుకుని చనిపోయాడన్నారు. ఉదయం మృతుని తల్లి గదిలో చూసే సరికి మృతదేహం ఫ్యానుకు వేలాడుతు కనిపించిందన్నారు. మృతునికి భార్య, కూతురు ఉన్నట్లు తెలిపారు. మృతుని తల్లి మగ్గిడి అమ్మాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## సంపద వనాలను సందర్శించిన ప్రియాంక వర్గీస్



తిమ్మాపూర్, ఆగస్టు 22 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ దశాబ్ది సంపద వనాలను మంగళవారం సిఎం కార్యాలయ ఓఎస్డి, హరితహారం ప్రత్యేక అధికారి ప్రియాంక వర్గీస్ సందర్శించి, సంపద వనాలలో నాటిన పండ్ల మొక్క లను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, మండల టీం సభ్యులను అభినందించారు. అనంతరం ప్రియాంక వర్గీస్ మాట్లాడుతూ మొక్కలను కాపాడేలా అవసర మైన అన్ని చర్యలు తీసుకోవాలని, హార్టికల్చర్ అధికారులు ప్రతి వారం సందర్శించి, పురుగుల నివారణ, మొక్కల ఎదుగుదల సంబంధించి తగు సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి. గోపి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, తహసిల్దార్ కనకయ్య, సర్పంచ్ జక్కని శ్రీవాణి– రవీందర్, డిఆర్డిఓ శ్రీలత, ఎంపీఓ కిరణ్, ఏపీడి కృష్ణ, డీఎఫ్ఓ ఫారెస్ట్ అధికారులతో పాటు ఈజీఎస్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.